క్లుప్తంగా

రక్తనమూనాల సేకరణ



వీపనగండ్ల: గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు బుధవారం బొల్లారం, తూంకుంట గ్రామాల్లో ఈసీఎఫ్ క్యాంపును నిర్వహించినట్లు ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్ తెలిపారు. రక్తనమూనాల సేకరణ ద్వారా క్షయ, మలేరియా వంటి వ్యాధులను గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఇరు గ్రామాల్లో కలిపి 17 మంది నుంచి శాంపిల్స్‌ను సేకరించామన్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని కంభాళాపురం గ్రామానికి చెందిన మేకల అశోక్, తాటిపాములకు చెందిన మహేష్ వారి సెల్‌ఫోన్లు పోగొట్టుకుపోయాయని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు సీఈఐఆర్ ద్వారా ఫోను డాటా ఎంట్రీ చేయడంతో వాటి లొకేషన్ గుర్తించి బాధితులకు ఫోన్లను బుధవారం అప్పగించినట్లు ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపారు.

దళారులను నమ్మొద్దు



గోపాల్‌పేట: రేవల్లి మండలంలోని శానాయిపల్లి, తల్పునూరు గ్రామాల్లో గొర్రెల పంపిణీ రెండో విడతపై యాదవులకు మండల పశుసంవర్ధక శాఖ అధికారి అవగాహన కల్పించారు. లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. ప్రతి లబ్ధిదారుడు తనకు కేటాయించిన వర్చువల్ నెంబరుకు తన బ్యాంకు అకౌంటు ద్వారా రూ.43,750 కట్టాలని సూచించారు. కార్యక్రమంలో శానాయిపల్లి సర్పంచు లక్ష్మి, తల్పునూరు సర్పంచు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఆర్ చేసి ప్రాణం కాపాడొచ్చు



ఖిల్లాఘనపురం: గుండెపోటుకు గురై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సీపీఆర్ చేస్తే బతికే అవకాశం ఉందని ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు సామ్యానాయక్, వైద్యాధికారులు డాక్టర్ మంజుల, డాక్టర్ ప్రవీణ్, ఎంపీడీఓ విజయ్‌కుమార్ తెలిపారు. మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో సీపీఆర్ విధానంపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలతో పాటుగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ ఎలా చేయాలో వైద్యులు ప్రత్యక్షంగా ఓ ప్లాస్టిక్ బొమ్మకు చేసి చూపారు.

ప్రోగ్రెస్ కార్డులు అందించాలి



గోపాల్‌పేట: ఏప్రిల్ 24న విద్యార్థులకు ప్రొగ్రెస్ కార్డులు అందించాలని ఎంఈఓ శ్రీనివాస్‌గౌడ్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి ఎంఈఓ పలు సూచనలు చేశారు. ఫార్మెటివ్ అసైన్‌మెంట్, సమ్మేటివ్ అసైన్‌మెంట్ మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎఫ్ఎల్ఎన్ మొబైల్ ట్రాకర్‌లో విద్యార్థుల సామర్థ్యాలు ఆగస్టు నుంచి ఏప్రిల్ వరకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, ప్రసాద్, సీఆర్పీలు చంద్రశేఖర్, రమేష్, శ్రీనాథ్, నిర్మల, అమృత పాల్గొన్నారు.

మానసిక రోగులను ఆదరించాలి

వీపనగండ్ల: మానసిక వ్యాధులతో బాధపడుతున్న వారిని ఆదరించినప్పుడే ఆరోగ్యరీత్యా వారు కోలుకునే అవకాశం ఉందని మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ అంబుజ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో 34 మంది మానసిక రుగ్మతలు ఉన్న వారిని ఆమె పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల మానసిక సమస్యల నుంచి బయటపడొచ్చని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్



వనపర్తి ఇఫ్తార్‌లో పాల్గొన్న శివసేనారెడ్డి

వనపర్తి: రంజాన్ ఉపవాసాలు ఆచరించే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక స్టార్ ఫంక్షన్ హాల్‌లో సొంత ఖర్చులతో ఇఫ్తార్ ఏర్పాటు చేసి, ముస్లింలకు పండ్లు తినిపించారు. వారితో పాటు విందులో పాల్గొని భోజనం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు శంకర్‌ప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మం, మధు, సురేష్, అక్తర్, అనీస్, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు బుధవారం ఇఫ్తార్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చిన్నారెడ్డి హాజరై ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్ యాదవ్, అక్కి శ్రీనివాస్‌గౌడ్, విజయవర్ధన్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, వెంకటేష్‌సాగర్, నరేందర్, మన్యం, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో

అమరచింత: ఆత్మకూర్ పట్టణంలోని సాయిఫంక్షన్ హాల్‌లో బుధవారం ముస్లిం ఉపవాస దీక్షాపరులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. నెల రోజుల పాటు నియమనిష్టలతో ఉపవాస దీక్ష చేపట్టడం ఎంతో దైవకార్యమని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, పీఏసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో..

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



అమరచింతలో..



పెబ్బేరులో పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ కరుణశ్రీ

అమరచింత: పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులను చేపడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడే చర్యలు చేపడుతున్నామని చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్ గోపి అన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే ఆదేశాలతో ప్రతి వార్డులో ఐదు రోజుల పాటు పారిశుద్ధ్య కార్మికులతో పరిసరాలను పరిశుభ్రం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మురుగుకాల్వల శుభ్రతతో పాటు చెత్తాచెదారం లేని పట్టణంగా మార్చేందుకు వార్డు కౌన్సిలర్ల సహకారంతో పనులను చేపడుతున్నామన్నారు. పట్టణంలో కొత్తగా సీసీ రహదారుల పనులను త్వరితంగా పూర్తి చేయాలని, ఇందుకు సంబంధించిన కాంట్రాక్టర్‌కు ఆదేశించామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్‌ఖాజా, కౌన్సిలర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని 8, 9వ వార్డులో పారిశుద్ధ్యం నిర్వహణపై బుధవారం చైర్‌పర్సన్ కరుణశ్రీ, కమిషనర్ ఆదిశేషులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డులో తిరుగుతూ డ్రెయినేజీలు, రహదారులు శుభ్రం చేయడంతో పాటు పలు పారిశుద్ధ్య కార్యక్రమాల గురించి ప్రజలకు, సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు పార్వతి, సువర్ణ, అశ్విని, ఏఈ రమేష్‌నాయుడు, మేనేజర్ గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఎంగమ్మ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతిచెందారు. బుధవారం విషయం తెలుసుకున్న సర్పంచ్ వినీలారాణి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.4 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, కురుమయ్య పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పాన్‌గల్: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాన్‌గల్: మండలంలోని దావాత్‌ఖాన్‌పల్లిలో వాల్మీకి ఐక్య కార్యాచరణ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకుడు కొంకల వెంకట్‌నారాయణ తండ్రి కొంకల అయ్యాలు అనారోగ్యంతో మృతిచెందడంతో బుధవారం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాము యాదవ్, వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మల రాములు, రఘుపతినాయుడు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేష్‌నాయుడు, మంగళ్లపల్లి సర్పంచ్ అంజి, శ్రీనివాసులు నాయుడు, రాంబాబు, రాజు, శివ పాల్గొన్నారు.

ఉపాధి కూలీల వేతనాలు అందించాలి



కూలీలకు యూనియన్ సభ్యత్వం ఇస్తున్న రాజు

అమరచింత: జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు డిమాండ్ చేశారు. ఆత్మకూర్ మండలంలోని మూలమళ్లలో బుధవారం ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెండు నెలలుగా కూలీ డబ్బులు ఇవ్వడం లేదని, గతేడాది చేసిన కొన్ని వారాల కూలీ, వాచర్లకు కూలీ డబ్బులు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి తక్కువ డబ్బులు కేటాయిస్తూ ఏడాది రూ.2.60లక్షల కోట్లు అవసరమైతే గత యూపీఏ ప్రభుత్వం కన్నా బీజేపీ ప్రభుత్వం తక్కువ నిధులను కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు వెంకటయ్య, అంజన్న, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

జీపీడీపీ నివేదిక సిద్ధం చేయాలి

ఖిల్లాఘనపురం: జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి వచ్చే సంవత్సరం గ్రామంలో చేపట్టే పనులకు సంబంధించిన జీపీడీపీ ప్లాన్ తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షసమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని కార్యదర్శులతో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు సర్పంచులతో మమేకమై గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన హరితహారం మొక్కలు, నర్సరీలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలను తరుచుగా సందర్శించి పరిశీలించాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రోడ్ల వెంట నాటిన మొక్కలకు తరుచుగా నీరు పట్టాలని సూచించారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన పనులను గుర్తించి చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్‌కుమార్, ఎంపీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లు రైతులు, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేయూతతో గ్రామానికి 32 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం రూ.2.5 కోట్లు మంజూరు చేయించారని జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణయ్యయాదవ్ వెల్లడించారు. బుధవారం అజ్జకొల్లులో కార్యకర్తలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని, ఒక గ్రామానికి పెద్ద ఎత్తున డబ్బులు మంజూరు చేయించి సబ్‌స్టేషన్ నిర్మాణం చేయడం ఎమ్మెల్యే పనితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బ్రహ్మమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రాములు, రైతు కమిటీ మండల కోఆర్డినేటర్ హనుమాన్ రావు, రవీందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, రాములుగౌడ్, ట్రాన్స్‌కో ఏడీ తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల ఆశయాల సాధనకు పనిచేద్దాం



వీపనగండ్ల: మహనీయులు కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరం పనిచేద్దామని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ కమలేశ్వర్‌రావు అన్నారు. కొల్లాపూర్ పట్టణంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మహనీయుల జాతర, ధూంధాం కార్యక్రమాల నిర్వహణపై ముద్రించిన కరపత్రికలను తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగతో కలిసి బుధవారం కొర్లకుంటలో ఆవిష్కరించారు. కులమతాలకు అతీతంగా హాజరై మహనీయుల జాతరను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, రాములు మాదిగ, గోపి, స్వామి, పలువురు జానపద కళాకారులు నర్సింహ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సింహాల తరలింపునకు శ్రీకారం

- మాంసపు వ్యర్థాలను బయట వేయరాదని వ్యాపారులకు ఆదేశాలు
- మున్సిపాలిటీలో పర్యటించిన కమిషనర్ మహ్మద్‌ఖాజా

సాక్షి ఎఫెక్ట్..



మటన్ మార్కెట్‌లో వ్యాపారులకు సూచనలు చేస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్

అమరచింత: మటన్ షాపు యజమానులు మాంసంపు వ్యర్థాలను బయట పారవేస్తే చర్యలు తీసుకుంటామని, జరిమానాలు విధిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కమిషనర్ మహమ్మద్‌ఖాజా హెచ్చరించారు. పట్టణంలోని ఏనిమిదో వార్డులో కుక్కల కాటుకు యువకులతో పాటు ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఇద్దరు యువకులు కుక్కకాటుకు గురై చికిత్స పొందుతున్నారు. దీనిపై సాక్షి దినపత్రిక బుధవారం 'బెంబేలెత్తిస్తున్న గ్రామ సింహాలు' అన్న శీర్షికన కథనం ప్రచురితం చేసింది. స్పందించిన చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్ చైర్మన్ జీఎస్ గోపి, కమిషనర్ మహమ్మద్‌ఖాజా ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు మటన్ మార్కెట్‌ను సందర్శించి వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా చేపల అమ్మే వర్తకులు, చికెన్ వ్యాపారులు సైతం వాటి వ్యర్థాలను డబ్బాల్లో ఉంచి మున్సిపల్ చెత్త వాహనంలో వేయాలని సూచించారు.

ఒంగోలు నుంచి ప్రత్యేక బృందాలు

పట్టణంలోని ఎనిమిదో వార్డుతో పాటు అన్ని వార్డుల్లో ఊర కుక్కలను తరలించేందుకు సోమవారం ప్రత్యేక బృందాలను ఒంగోలు నుంచి రప్పిస్తున్నామని కమిషనర్ తెలిపారు. ప్రజలు తమ ఇంట్లోని ఆహర పదార్థాలను బయటకు విసిరివేస్తున్నారని దీంతో పందులు సైతం కాలనీల్లో సంచారం చేస్తున్నాయన్నారు. ఎప్పుడైతే పందులకు ఆహారం దొరకదో అవి సైతం చనిపోతాయని, ఈవిషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కోరారు. తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈగలు, దోమలు వ్యాప్తి చెందవని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మటన్, చికెన్ వ్యర్థాలను బయటకు వేసే వారిపై ఇక నుంచి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంగౌడ్ పాల్గొన్నారు.

మంత్రిపై ఆరోపణలు సరికాదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్: మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి భూముల కొనుగోళ్లపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నట్లు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్, చిక్కేపల్లి సర్పంచ్ బాలస్వామియాదవ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాన్‌గల్ సమీపంలో కొత్తపేట సమీపంలో మంత్రికి వంద ఎకరాల భూమి ఉందని, అందులో ఫామ్ హౌజ్ నిర్మించుకున్నారని నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. కొత్తపేట వద్ద మంత్రి రైతుల నుంచి న్యాయపరంగానే భూములు కొనుగోలు చేశారని తెలిపారు. మంత్రికి వారసత్వంగా వచ్చిన భూములను విక్రయించి, ఆ డబ్బులతో కొత్తపేట సమీపంలోని రైతులు భూములు విక్రయిస్తే కొనుగోలు చేశారన్నారు. బీజేపీ నాయకులు బ్లాక్ మెయిల్ రాజకీయాలు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని లేకపోతే బీఆర్ఎస్ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. సమావేశంలో రాంబాబునాయక్, రాజునాయుడు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుదాం



మండల కమిటీ ఏర్పాటులో పాల్గొన్న నాయకులు

వీపనగండ్ల: ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులను ప్రశ్నించాల్సిన తరుణం ఆసన్నమైందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గ్రామ, మండల స్థాయి కమిటీల ఏర్పాటులో పాల్గొన్నారు. గ్రామాల్లోని మహిళలు, నిరుద్యోగులు, రైతులు, ప్రభుత్వంపై కక్ష తీర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

మండల కమిటీ ఏర్పాటు

మండల కాంగ్రెస్ పార్టీ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా వీరయ్య, ఉపాధ్యక్షులుగా చిన్నయ్య, సత్యనారాయణగౌడ్, శివుడు, వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాటం శివకుమార్, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా రాందాస్, కురుమూర్తి, ప్రవీణ్‌తో పాటు 20 మందిని మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

విద్యా వలంటీర్‌కు 3 నెలల వేతనం అందజేత



వలంటీర్‌కు వేతనం అందిస్తున్న సుధారాణి

చిన్నంబావి: మండలంలోని కొప్పునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ కెమిస్ట్రీ ఉపాధ్యాయుడి స్థానం ఖాళీగా ఉన్నందున 6 నుంచి 10 తరగతి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్, ఉపసర్పంచ్, స్కూల్ చైర్మన్‌ల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి రత్నప్రభాకర్‌రెడ్డి వలంటీర్‌కు 3 నెలలకు సరిపడే విధంగా రూ.30 వేల వేతనాన్నిబుధవారం అందించారు. ఈ సందర్భంగా గాదెల సుధారాణికి విద్యా వలంటీర్‌తో పాటు పాఠశాల హెచ్‌ఎం, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గాదెల సుధారాణితో పాటు సర్పంచ్, ఉపసర్పంచ్‌లను ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



రామన్‌పాడులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



చిన్నంబావిలో పప్పుశనగ కేంద్రం..

మదనాపురం: మండలంలోని తిర్మలాయపల్లి, రామన్‌పాడు, అజ్జకొల్లు గ్రామాల్లో బుధవారం ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణయ్యయాదవ్, రైతుబంధు మండల అధ్యక్షుడు హనుమాన్‌రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని నేరుగా కేంద్రాలకే తీసుకురావాలని, దళారులకు విక్రయించి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బ్రహ్మమ్మ, సత్యం, కురుమూర్తి, టీకే శారద, ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాష, సరస్వతి, అక్కల మహాదేవన్‌గౌడ్, వాసురెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పప్పు శనగ కేంద్రం..

చిన్నంబావి: మండలంలోని బెక్కం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొప్పునూరు, మార్క్‌ఫెడ్ వనపర్తి ఆధ్వర్యంలో బుధవారం పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ బగ్గరి నర్సింహారెడ్డి, ఎంపీపీ సోమేశ్వరమ్మ, సర్పంచ్ పద్మమ్మ ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.5,335 రూపాయలు నిర్ణయించిందని, దీనిని రైతులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ నాగరాజు, సొసైటీ సిబ్బంది వెంకటస్వామి, మురళీ, శేఖర్, డైరెక్టర్లు గుంటి వెంకటస్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదన్న, భాస్కర్‌రెడ్డి, రాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ పంపిణీ



అమరచింతలో రంజాన్ కిట్ అందిస్తున్న వీజేఆర్ సంస్థ అధినేత వర్కటం

అమరచింత: మత సమరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిర్వహించుకోవడం జరుగుతుందని, అలాంటి పండుగ పూట నిరుపేద ముస్లింలు పస్తులుండకుండా వీజేఆర్ ట్రస్ట్ ద్వారా రంజాన్ కిట్‌ను అందించామని ఆసంస్థ అధినేత బీఆర్ఎస్ నాయకుడు వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. ఈమేరకు అమరచింత పట్టణంలోని రాజావళీ దర్గా ఆవరణంలో ముస్లింలకు పిండివంటల తయారీకి సరిపడే రంజాన్ కిట్‌ను బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ముస్లిం మైనార్టీలు రెండువేల మందికిగాను ఒక్కొక్కరికి రూ.500 చొప్పున విలువ గల కిట్లను అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారికి తమ సంస్థ ద్వారా చేయూత ఇస్తున్నామని తెలిపారు.

మూడోరోజుకు చేరిన వీఓఏల సమ్మె

సాక్షి, నెట్‌వర్క్: ఐకేపీలో విధులు నిర్వర్తించే గ్రామ సంఘం సహాయకులు చేస్తున్న సమ్మె బుధవారంతో మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ 19 ఏళ్ల గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న తమకు చాలీచాలని వేతనం అందించడం సరికాదన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను తహసీల్దార్లు, ఎంపీడీఓలకు అందించారు. కార్యక్రమంలో బొబ్బిలి నిక్సన్, శ్రీహరి, సూర్యవంశం రాము, బాలీశ్వరయ్య, కొమ్ము రవి, సత్యం, నాగయ్య శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.